www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న
సంచలన సమాచార దినపత్రిక 'సిద్ధిపేట పవర్' తెలుగు దినపత్రికలో
పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సి ఇంచార్జ్ లు కావలెను

ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి

ఫోన్ : 9866338848

సంపుటి: 01 | సంచిక: 15 | హైదరాబాద్ | శుక్రవారం | 04-04-2025 | పేజీలు: 04 | వెల 2/-

## ట్రంప్ సుంకాలపై భారత్ ప్లానేంటి..?

- కేంద్రాన్ని నిలదీసిన రాహుల్ గాంధీ
- బీజేపీ చేతకానితనం వల్లే చైనా.. భారత భూభాగాన్ని లాక్కుంది
- ఘాటుగా బదులిచ్చిన అనురాగ్ ఠాకూర్



2



# ప్రభుత్వంపై కన్నెర్ర

## కంచె గచ్చిబౌలి భూ వ్యవహారంలో సర్కార్‌కు వ్యతిరేకత

ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా విమర్శలు
సేవ్ హెచ్‌సీయూ
బయో డైవర్సిటీ పేరిట ఉద్యమం
విశ్వవిద్యాలయంలో విద్యార్థుల ఆందోళన
మద్దతు తెలుపుతున్న
సినీ ప్రముఖులు, ప్రకృతి ప్రేమికులు

**హైదరాబాద్ ఏప్రిల్ 03(ప్రజాక్షేత్రం):**

'ఎవడికి సొంతం ఇదంతా.. ఇది ఎవ్వరు నాటిన పంట. ఎవడికి వాడే నాదే హక్కు అని చెయ్యేస్తే ఎట్ట.. తరముల నాటి కదంతా.. మన తదుపరి మిగలాలంట' ఇది ఓ సినిమా పాటే అయినా.. ఇప్పుడు రాష్ట్రంలో ఉన్న పరిస్థితులను ఈ పాట అద్దం పడుతుంది. కంచె గచ్చిబౌలిలోని 400 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం తెగ అమ్ముకొని సొమ్ము చేసుకోవాలనుకుంటుంది. దీంతో భగ్గుమన్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నారు. ప్రతిరోజు హెచ్సియు విశ్వవిద్యాలయ ప్రాంగణం రణరంగాన్ని తలపిస్తోంది. విధ్వంసం పేరుతో వచ్చే అభివృద్ధి వద్దని విద్యార్థులు నినదిస్తున్నారు. విద్యార్థులు, ప్రొఫెసర్లపై లాఠీ చార్జ్ చర్యలపై ప్రజాసంఘాలు, ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నాయి. అయితే కంచె గచ్చిబౌలిలో ఉన్న 400 ఎకరాలు ప్రభుత్వం చదును చేస్తుండడంతో అక్కడే నివసిస్తున్న జీవరాసులు బిక్కుబిక్కుమంటూ పరుగులు తీస్తున్నాయి. నెమళ్లు, జింకలు, ఇతర జీవరాశులకు నిలయంగా మారిన అటవీ ప్రాంతాన్ని జెసిబిలతో చదును చేస్తుండడంతో అవి అనాథలుగా మారాయి. హైదరాబాద్ మహా నగరానికి ప్రాణవాయువును అందిస్తున్న

మిగతా 2వ పేజీలో

## కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తాం..

సుప్రీంకోర్టుపై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి విశ్వాసం
విద్యార్థులపై కఠినంగా వ్యవహరించవద్దని
అదనపు డీజీ (ఇంటెలిజెన్స్), సైబరాబాద్
కమిషనర్లను మంత్రులు ఆదేశించారు



2

## నగర వాసులకు ఉపశమనం

- హైదరాబాద్‌లో జోరు వాన
- మరో 4 రోజులపాటు వర్షం
- వెల్లడించిన వాతావరణ శాఖ
- పాతబస్తీలోనూ భారీ వర్షం
- చార్మినార్ నుంచి ఊడిపడ్డ పెచ్చులు



2

## రేవంత్ రెడ్డి హామీలు సగం.. సగం.. ఆగం ఆగం..



2

గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత బీఆర్ఎస్ పార్టీది..
దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి
తులం బంగారం, 2 లక్షల రుణమాఫీ, యువతులకు స్కూటీలు ఏమయ్యాయి

## దేశ విభజనే వక్ఫ్ బిల్ లక్ష్యం

- వక్ఫ్ బిల్లు ఆమోదంపై సోనియా గాంధీ కీలక వ్యాఖ్యలు
- దేశ విభజన కోసమే వక్ఫ్ బిల్లు ఆమోదించారని వ్యాఖ్య



2

## సీఎం రేవంత్ రెడ్డికి షాక్



2

కంచ గచ్చిబౌలి భూములపై..
దాఖలైన పిటిషన్లపై
హైకోర్టు విచారణ
తదుపరి విచారణ
ఏప్రిల్ 7కు వాయిదా
అప్పటివరకు ఆ
భూముల్లో.
ఎలాంటి పనులు
చేపట్టవద్దని ఆదేశం

## తిరిగి రిటర్న్ తీసుకుంటాం..

హెచ్‌సీయూ భూములపై కొనసాగుతోన్న వివాదం
400 ఎకరాల భూములపై స్పందించిన కేటీఆర్
భూములను ఎవరు కొన్నా నష్టపోతారు



2



2

## మంత్రివర్గ విస్తరణ లేనట్టే నా..?

టీపీసీసీ నేత మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు.
కేసీఆర్ హయాంలో జరిగిన భూ అక్రమాలపై చర్చించేందుకు తాము సిద్ధం
మూడేళ్లలో మేము అధికారంలోకి వస్తామని కేటీఆర్ పగటి కలలు కంటున్నాడు
మంత్రివర్గ విస్తరణలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి.

## వెంటనే ఆపేయండి

గచ్చిబౌలి భూములపై
సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు
రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం
అత్యవసరంగా కార్యకలాపాలు..
ఎందుకు చేపడుతున్నారు..?
ఒక్క రోజులోనే వంద ఎకరాల్లో
చెట్లను ఎందుకు కొట్టేస్తున్నారు
సీఈసీ అనుమతి తీసుకున్నారా?
ఉత్తర్వులు ఇచ్చేంతవరకు
ఎటువంటి చర్యలు తీసుకోవద్దు
తదుపరి విచారణ
ఈ నెల 16కు వాయిదా



2

# సీఎం రేవంత్ రెడ్డికి షాక్

- కంచ గచ్చిబౌలి భూములపై.. దాఖలైన పిటిషన్లపై హైకోర్టు విచారణ
- తదుపరి విచారణ ఏప్రిల్ 7కు వాయిదా
- అప్పటివరకు ఆ భూముల్లో.. ఎలాంటి పనులు చేపట్టవద్దని ఆదేశం

**హైదరాబాద్ ఏప్రిల్ 03(సిద్ధిపేట పవర్):** గచ్చిబౌలి భూముల విషయమై దాఖలైన పిటిషన్ల పై విచారణను రాష్ట్ర హైకోర్టు మరోసారి వాయిదా వేసింది. వట ఫౌండేషన్, హెచ్‌సీయూ విద్యార్థులు ఈ పిటిషన్లను దాఖలు చేశారు. వీటిపై ఏప్రిల్ 2న వాదనలు కొనసాగాయి. వాదనలు విన్న న్యాయస్థానం.. పనులను ఆపాలని ఆదేశిస్తూ విచారణను నేటికి వాయిదా వేసింది. గురువారం మరోసారి విచారణ చేపట్టిన ధర్మాసనం మరోసారి వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేసేందుకు న్యాయస్థానాన్ని అడ్వొకేట్ జనరల్ గడువు కోరారు. ఏజీ విజ్ఞప్తి మేరకు తదుపరి విచారణను ఏప్రిల్ 7కు వాయిదా వేసింది. అప్పటివరకు ఆ భూముల్లో ఎటువంటి పనులు చేపట్టవద్దని ఆదేశించింది.

# వెంటనే ఆపేయండి

- గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు
- రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహం
- అత్యవసరంగా కార్యకలాపాలు.. ఎందుకు చేపడుతున్నారు..?
- ఒక్క రోజులోనే వంద ఎకరాల్లో చెట్లను ఎందుకు కొట్టేస్తున్నారు
- సీఈసీ అనుమతి తీసుకున్నారా?
- ఉత్తర్వులు ఇచ్చేంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోవొద్దు
- తదుపరి విచారణ ఈ నెల 16కు వాయిదా

**హైదరాబాద్ ఏప్రిల్ 03(సిద్ధిపేట పవర్):** తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారిన బీసీ రిజర్వేషన్లపై టీపీసీసీ నేత మహేష్ గౌడ్ స్పందించారు. రాహుల్ గాంధీ బీసీ గర్జనకు హాజరవుతారని కాంగ్రెస్ ఎప్పుడు ప్రకటించలేదని స్పష్టం చేశారు. వక్ఫ్ బిల్లుతో సంబంధం ఉన్న అంశాల కారణంగా రాహుల్ గాంధీ ఈ కార్యక్రమానికి రాలేకపోయారని తెలిపారు. అయితే, బీసీ రిజర్వేషన్ల అంశంపై రాహుల్ గాంధీ పూర్తి మద్దతు ఇస్తారని హామీ ఇచ్చారు. అలాగే హైదరాబాదులోని HCU భూములపై ఇటీవల జరుగుతున్న చర్చ పై కూడా ఆయన స్పందించారు. HCU భూములు ప్రభుత్వానికి చెందినవేనని, ఇది కోర్టు పరిధిలో ఉన్న అంశమని ఆయన తెలిపారు. విద్యాసంస్థల అవసరాల కోసమే ఈ భూములను వినియోగించుకుంటామని స్పష్టం చేశారు.

కేసీఆర్ హయాంలో జరిగిన భూ అక్రమాలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అవి నిరూపించగలమని మహేష్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ భూములు అక్రమంగా ఆక్రమణకు గురైన వాటిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు హైడ్రా (HYDRA) తీసుకువచ్చామని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్, బీజేపీ అడ్డు పడుతున్నాయని మహేష్ గౌడ్ విమర్శించారు. ప్రభుత్వం తీసుకుంటున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఈ రెండు పార్టీలే ప్రధాన అడ్డంకిగా మారుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.HCU భూముల నుంచే మై హోమ్‌కు వంద అడుగుల రోడ్డు అనుమతి ఎలా ఇచ్చారని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఇదే ఎలా జరిగిందో తమకు అనుమానం ఉందని, దానిపై విచారణ జరిపిస్తామని ప్రకటించారు. మూడేళ్లలో మేము అధికారంలోకి వస్తామని కేటీఆర్ పగటి కలలు కంటున్నాడు అంటూ మహేష్ గౌడ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నదని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమకు తిరిగి అవకాశం కల్పిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే ప్రస్తుతం జరగాల్సిన మంత్రివర్గ విస్తరణలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

# ట్రంప్ సుంకాలపై భారత్ ప్లానేంటి..?

- కేంద్రాన్ని నిలదీసిన రాహుల్ గాంధీ
- బీజేపీ చేతకానితనం వల్లే చైనా.. భారత భూభాగాన్ని లాక్కుంది
- ఘాటుగా బదులిచ్చిన అనురాగ్ ఠాకూర్



**హైదరాబాద్ ఏప్రిల్ 03(సిద్ధిపేట పవర్):** ట్రంప్ వేస్తానంటున్న ప్రతీకార సుంకాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. కేంద్రాన్ని ప్రశ్నించారు. భారత దిగుమతులపై సుంకాలు విధిస్తుంటే.. వాటిని ఎలా హ్యాండిల్ చేయాలని ప్రభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా అని ప్రశ్నించారాయన. అసలు ట్రంప్ విధిస్తున్న టెరిఫ్‌లపై కేంద్రం స్పందన ఏంటో చెప్పాలని రాహుల్ డిమాండ్ చేశారు. గురువారం లోక్‌సభలో మాట్లాడిన రాహుల్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా విధించిన సుంకాలు మన ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేస్తాయన్నారు. దీనిపై కేంద్రప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగానే భారత్‌చైనా వివాదాన్ని ఆయన ప్రస్తావిస్తూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. 'చైనా భారత్‌కు చెందిన 4 వేల కి.మీ. పైగా భూభాగాన్ని ఆక్రమించింది. దీనిపై ప్రధాని మోదీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బీజింగ్ ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలిసింది. అక్కడి రాయబారి ద్వారా ఈ విషయం బయటపడింది. దాన్ని తిరిగి తీసుకోవాలి' అని రాహుల్ పేర్కొన్నారు.

కాగా రాహుల్ వ్యాఖ్యాలకు మాజీ కేంద్ర మంత్రి, బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ ఘాటుగా బదులిచ్చారు. భారత భూభాగాన్ని ఎవరికి హయాంలో చైనా లాక్కుందో అందరికీ తెలుసని, ఇప్పుడు కబుర్లు చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. డోక్లాపై ప్రతిష్ఠంభన జరుగుతున్న సమయంలో బీజింగ్ అధికారులతో కలిసి సూప్ ఎవరు తాగారో తెలుసని రాహుల్‌పై విమర్శలు చేశారు. ఇలాంటి అంశంపై రాజకీయాలు చేయడం వల్ల ఏ ఫలితం ఉండదన్నారు. గతంలో జరిగిన తప్పిదాలకు వారే (కాంగ్రెస్‌ను ఉద్దేశిస్తూ) సమాధానం చెప్పాలన్నారు. అమెరికా ఉత్పత్తులపై ఇతర దేశాలు విధిస్తున్న టారిఫ్‌లతో పోలిస్తే.. తాము సగం మేర మాత్రమే వసూలు చేయనున్నట్లు ట్రంప్ తెలిపారు. ఈ క్రమంలో భారత్ తమకు వాణిజ్య భాగస్వామి అని చెబుతూనే.. ట్రంప్ సుంకాల బాంబు వేశారు. భారత్ తమ ఉత్పత్తులపై సగటున 52% సుంకం విధిస్తున్నందున, తాము 27% సుంకం విధిస్తున్నట్లు ట్రంప్ వెల్లడించారు.

# మంత్రివర్గ విస్తరణ లేనట్టేనా..?

**హైదరాబాద్ ఏప్రిల్ 03(సిద్ధిపేట పవర్ ):** తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారిన బీసీ రిజర్వేషన్లపై టీపీసీసీ నేత మహేష్‌గౌడ్ స్పందించారు. రాహుల్ గాంధీ బీసీ గర్జనకు హాజరవుతారని కాంగ్రెస్ ఎప్పుడు ప్రకటించలేదని స్పష్టం చేశారు. వక్ఫ్ బిల్లుతో సంబంధం ఉన్న అంశాల కారణంగా రాహుల్ గాంధీ ఈ కార్యక్రమానికి రాలేకపోయారని తెలిపారు. అయితే, బీసీ రిజర్వేషన్ల అంశంపై రాహుల్ గాంధీ పూర్తి మద్దతు ఇస్తారని హామీ ఇచ్చారు. అలాగే హైదరాబాదులోని HCU భూములపై ఇటీవల జరుగుతున్న చర్చ పై కూడా ఆయన స్పందించారు. HCU భూములు ప్రభుత్వానికి చెందినవేనని, ఇది కోర్టు పరిధిలో ఉన్న అంశమని ఆయన తెలిపారు. విద్యాసంస్థల అవసరాల కోసమే ఈ భూములను వినియోగించుకుంటామని స్పష్టం చేశారు.

కేసీఆర్ హయాంలో జరిగిన భూ అక్రమాలపై చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అవి నిరూపించగలమని మహేష్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ భూములు అక్రమంగా ఆక్రమణకు గురైన వాటిని తిరిగి స్వాధీనం చేసుకునేందుకు హైడ్రా (HYDRA) తీసుకువచ్చామని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్, బీజేపీ అడ్డు పడుతున్నాయని మహేష్ గౌడ్ విమర్శించారు. ప్రభుత్వం తీసుకుంటున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఈ రెండు పార్టీలే ప్రధాన అడ్డంకిగా మారుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.

HCU భూముల నుంచే మై హోమ్‌కు వంద అడుగుల రోడ్డు అనుమతి ఎలా ఇచ్చారని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో ఇదే ఎలా జరిగిందో తమకు అనుమానం ఉందని, దానిపై విచారణ జరిపిస్తామని ప్రకటించారు. మూడేళ్లలో మేము అధికారంలోకి వస్తామని కేటీఆర్ పగటి కలలు కంటున్నాడు అంటూ మహేష్‌గౌడ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నదని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమకు తిరిగి అవకాశం కల్పిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. అయితే ప్రస్తుతం జరగాల్సిన మంత్రివర్గ విస్తరణలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

# ప్రభుత్వంపై కన్నెర్ర





**మౌనం వహిస్తున్న అడవి బిడ్డ మంత్రి సీతక్క**

**400 ఎకరాల అటవీ ప్రాంతంలోని చెట్లను రాష్ట్ర ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లు నరికి వేస్తుంటే అడవి బిడ్డనని చెప్పుకొని తిరిగే మంత్రి సీతక్క నోరు మెదపడం లేదు. వందల చెట్లను నరికి వేస్తూ జీవరాశులను అనాధలుగా మారుస్తున్న ప్రభుత్వ నిర్ణయంపై మంత్రి సీతక్క స్పందించకపోవడం దారుణమని ప్రకృతి ప్రేమికులు ప్రశ్నిస్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఇంత భారీ వివాదం రచ్చకెక్కుతున్న అదే యూనివర్సిటీలో చదివిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మరో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. భవిష్యత్ తరాల కోసం ఇంతగానో ఉపయోగపడే అటవీ ప్రాంతాన్ని చదును చేస్తుండడం ఎంతవరకు సమంజసం అని విద్యార్థి సంఘాలు విమర్శిస్తున్నాయి. విద్యార్థి సంఘాల ఉద్యమాలతో ఎమ్మెల్సీ స్థాయికి ఎదిగిన ఎన్ఎస్యూఐ నేత బల్మూరి వెంకట్ ఏకంగా ప్రభుత్వానికి మద్దతుగా, విద్యార్థులకు వ్యతిరేకంగా ఆందోళన చేపట్టడం ఆశ్చర్యం కలిగిస్తోంది.**

మొదటిపేజి తరువాయి

కంచె గచ్చిబౌలి అటవీ ప్రాంతాన్ని అభివృద్ధి పేరిట అమ్ముకోవాలనుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సోషల్ మీడియాలో వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. సేవ్ హెచ్సీయూ, సేవ్ బయోడైవర్సిటీ హష్ ట్యాగ్ పేరుతో సామాజిక మాధ్యమాల్లో కాంగ్రెస్ చర్యలకు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు, ప్రకృతి ప్రేమికులు, సినీ రంగ ప్రముఖులు నడుం బిగిస్తున్నారు. ప్రభుత్వనిర్ణయానికివ్యతిరేకంగావిద్యార్థులఆందోళన 1974లో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్థాపించినప్పుడు కేంద్ర ప్రభుత్వం 2300 ఎకరాలను విశ్వవిద్యాలయానికి కేటాయించింది. అయితే అప్పటి నుండి రాష్ట్ర ప్రభుత్వాలు తమ అవసరాల కోసం ఆ భూమిని వాడుకుంటూ వస్తున్నాయి. ఇలా 2003లో చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్న సమయంలో ఐఎంజి భారత్ అనే సంస్థకు ఈ 400 ఎకరాలను కేటాయించారు. ఆ తర్వాత వైయస్ రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ఇచ్చిన కేటాయింపులను రద్దు చేశారు. అయితే ఐఎంజి సంస్థ అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని సవాలు చేస్తూ కోర్టును ఆశ్రయించింది. ఇటీవలే ఆ 400 ఎకరాలు రాష్ట్ర ప్రభుత్వానికి చెందుతుందని కోర్టు తీర్పు వెలువడింది. దీంతో ఆ భూమిని ఐటీ డెవలప్మెంట్ కోసం ఉపయోగించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ నిర్ణయాన్ని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు వ్యతిరేకించారు. క్లాసులను బాయికాట్ చేసి ఆందోళనలు కొనసాగిస్తున్నారు. విధ్వంసాన్ని చేస్తూ అభివృద్ధి అంటే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. వీరికి ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున మద్దతు ఇస్తున్నాయి. విద్యార్థుల ఆందోళనలకు రేణు దేశాయ్, యాంకర్ రష్మీ వంటి సినిమా స్టార్లు మద్దతు తెలుపుతున్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ వైఖరి**

కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కొలువుదీరిన కొత్తలో హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ (హైడ్రా) పేరిట ఓ సెపరేట్ కమిషన్ ను ఏర్పాటు చేసి చెరువులు, కుంటలు, ఇతర ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన బిల్డింగులను, ఇతర కట్టడాలను కూల్చేశారు. అక్రమంగా చెరువులో నిర్మించారని ఓ పేదవాడి ఇల్లుని కూల్చారు. ఇదేంటని అడిగితే చెరువులను, మన ప్రకృతిని కాపాడుకోవాలని ప్రభుత్వం సెలవిచ్చింది. మరి ప్రభుత్వం ఇప్పుడు హైదరాబాద్ నగరవాసులకు ఆక్సిజన్ అందిస్తూ, వేలాది చెట్లతో నిండిన కంచె గచ్చిబౌలి ప్రాంతాన్ని మాత్రం నాశనం చేస్తుంది. ఏది ఏమైనా ప్రభుత్వాలు బుల్‌డోజర్ విధానాలను మానుకోకపోతే రాబోయే ఎన్నికల్లో ప్రజలు తమ తీర్పుతో బుద్ధి చెబుతారని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# రేవంత్ రెడ్డి హామీలు సగం.. సగం.. ఆగం ఆగం..

- గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత బీఆర్ఎస్ పార్టీది..
- దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి
- తులం బంగారం, 2 లక్షల రుణమాఫీ, యువతులకు స్కూటీలు ఏమయ్యాయి

**హైదరాబాద్ ఏప్రిల్ 03(సిద్ధిపేట పవర్):** మాజీ మంత్రి హరీష్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. "సేవాలాల్ జయంతి కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు అధికారికంగా ప్రకటించారు.. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత బిఆర్ఎస్ పార్టీది.. బంజారా భవన్ ఏర్పాటు చేశారు, తండాలను గ్రామపంచాతీలుగా ఏర్పాటు, మంచినీటి సరఫరా ఏర్పాటు.. దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి.. తులం బంగారం, 2 లక్షల రుణమాఫీ, యువతులకు స్కూటీలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి హామీలు సగం.. సగం.. ఆగం ఆగం.. అయ్యాయి.. దేవుళ్ళను మోసం చేసిన రేవంత్ రెడ్డి ప్రజలను మోసం చేయడం పెద్ద విషయం కాదని అన్నారు.

పాలమూరు బిడ్డ, నల్లమల బిడ్డ అనే రేవంత్ రెడ్డి ఈ ప్రాంత ప్రజలకు పూర్తి స్థాయిలో రుణమాఫీ ఎందుకు చేయలేదు.. రైతు బంధు వర్ష కాలంలో 8 వేల కోట్లు, యాసంగిలో 4 వేల కోట్లను ప్రజలకు ఎగ్గొట్టిన ఘనుడు రేవంత్ రెడ్డి.. కరోనా సమయంలో కేసీఆర్ రైతు బంధు ఇచ్చిండు.. రేవంత్ రెడ్డి కుటుంబ ఆదాయమే ముఖ్యం.. అయితే లూటీ లేకుంటే లాఠీ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫోర్త్ సిటీ పేరున వేల ఎకరాల భూమిని లాక్కుంటున్నారు.. 16 నెలల అవుతున్న పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదు.. కేసీఆర్ కిట్టు, రమజాన్ టోఫా, రైతు బంధు, ఫీజు రీయింబర్స్ మెంట్ లు బంద్ చేశారని మండిపడ్డారు.

గిరిజనులకు మంత్రి పదవి ఇవ్వని రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. HCU, ప్రభుత్వ భూములు అమ్ముకోవడమే రేవంత్ రెడ్డి పని.. 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ఆశ చూపిన రేవంత్ రెడ్డి.. 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన నరేంద్ర మోడీ మోసం చేశారు.. దమ్ముంటే గన్మెన్లు, పోలీసులు లేకుండా బోయిన్ గుట్ట తండాకురా...రుణమాఫీ అయిందా లేదా చెబుతారు అని సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు.

# తిరిగి రిటర్న్ తీసుకుంటాం..



- హెచ్‌సీయూ భూములపై కొనసాగుతోన్న వివాదం
- 400 ఎకరాల భూములపై స్పందించిన కేటీఆర్
- భూములమ ఎవరు కొన్నా నష్టపోతారు

**హైదరాబాద్ ఏప్రిల్ 03(సిద్ధిపేట పవర్ ):** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని సర్వే నంబరు 25లో 400 ఎకరాల భూములపై వివాదం కొనసాగుతోన్న విషయం తెలిసిందే. భూములు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి (హెచ్‌సీయూకి) చెందినవే అని, వాటిని వేలం వేయొద్దంటూ విద్యార్థులు మంగళవారం ఆందోళన చేశారు. ఈ వివాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. భూముల వివాదంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మూడేళ్లలో మరలా అధికారంలోకి వస్తామని, ఆ 400 ఎకరాలు తిరిగి రిటర్న్ తీసుకుంటామని హెచ్చరించారు. హెచ్‌సీయూ భూములమ ఎవరు కొన్నా నష్టపోతారని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.

'ప్రజల సొమ్మును రక్షించాల్సిన మీరు ఇష్టం వచ్చినట్లు చేస్తున్నారు. ప్రభుత్వ భూమి అయితే దొంగ లాగా ఎందుకు పోతున్నారు. పది రోజుల సమయం అడిగిన మీరు.. ఎందుకు అంత తొందరగా బుల్డోజర్‌లు పంపించారు. సెలవులు చూసుకొని వెళ్లి చెట్లు కూల్చుతున్నారు. పేరుకే ప్రజాపాలన, ఎక్కడా కూడా ప్రజాస్ఫూర్తి లేదు. పశ్చిమ హైదరాబాద్‌లో కేవలం 2500 ఎకరాలు మాత్రమే ఉంది. దీనిని ఎందుకు పాడు చేస్తున్నారు. ఈ విషయంపై కేసీఆర్ హైదరాబాద్ నాయకులతో చర్చించారు. హైదరాబాద్‌కు మేము చేసిన ఎఫర్ట్స్ వల్ల ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు వచ్చింది. కోట్ల మొక్కలు నాటి హరిత విప్లవానికి తెర లేపాము. అప్పుడు హైదరాబాద్‌కు గ్రీన్ సిటీ అవార్డ్ వచ్చింది. మా హయాంలో దేశంలో అన్ని రాష్ట్రాలలో కెల్లా తెలంగాణలో గ్రీన్ కవర్ పెరిగింది. అందుకే పార్టీ ఒక నిర్ణయం తీసుకుంది. మూడేళ్ల లో మరలా అధికారంలోకి వస్తాం. రాగానే ఆ 400 ఎకరాలు తిరిగి రిటర్న్ తీసుకుంటాం. ఆ 400 ఎకరాల్లో ఎకో పార్కు ఏర్పాటు చేస్తాము. ఆ భూములు ఎవరు కొనుకున్నా నష్టపోతారు. ముందే చెబుతున్నాం, తర్వాత ఎవరూ మమ్మల్ని అడగొద్దు' అని కేటీఆర్ హెచ్చరించారు.

'మేము అధికారం లో ఉన్నప్పుడు రోహిత్ వేముల విషయంలో హెచ్‌సీయూకి రాహుల్ గాంధీ వస్తే మేము ఎస్కార్ట్ ఇచ్చాము. ఇప్పుడు ఈ ప్రభుత్వం ఎలా చేస్తుంది చూడండి. రాహుల్ గాంధీ ఒకసారి మీ ప్రభుత్వానికి చెప్పండి, దేశం అంతా కోడై కూస్తున్నా ముఖ్యమంత్రికి కనిపించడం లేదు. మరోసారి చెబుతున్నాం, ఈ ల్యాండ్ కోసం ఎవరూ కూడా వేలంలో పాల్గొనకండి. ఇది హైదరాబాద్ ప్రజల అస్థి. ఈ 400 ఎకరాలు కాపాడే బాధ్యత మాది. మంత్రులకు విషయం తెలియక మాట్లాడుతున్నారు. ముఖ్యమంత్రి దగ్గర మెప్పు కోసం, 2030 శాతంల కోసం మాట్లాడుతున్నారు. బండి సంజయ్ ఐటమ్ నెంబర్ సిక్స్. కేంద్ర ప్రభుత్వంలో ఉండే వాళ్ళు ఏమి మాట్లాడుతున్నారో చూసుకోవాలి. తంబాకు తింటూ తిరిగితే బండి సంజయ్ కు ఏమి తెలుస్తుంది' అని కేటీఆర్ విమర్శలు చేశారు.

## కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు కోర్టు

# ఆదేశాలను పాటిస్తాం

- సుప్రీంకోర్టుపై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి విశ్వాసం
- విద్యార్థులపై కఠినంగా వ్యవహరించవద్దని అదనపు డీజీ (ఇంటెలిజెన్స్), సైబరాబాద్ కమిషనర్లను మంత్రులు ఆదేశించారు

**హైదరాబాద్ ఏప్రిల్ 03(సిద్ధిపేట పవర్):** కంచ గచ్చిబౌలి భూములపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుల సంయుక్త ప్రకటన చేశారు. కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు కోర్టు ఆదేశాలను పాటిస్తామని తెలిపారు. సర్వోన్నత న్యాయస్థానం కోరిన సమాచారాన్ని గడువులోపు పంపిస్తామని వెల్లడించారు. సుప్రీంకోర్టుపై రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి విశ్వాసం ఉందని.. న్యాయం గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులపై కఠినంగా వ్యవహరించవద్దని అదనపు డీజీ (ఇంటెలిజెన్స్), సైబరాబాద్ కమిషనర్లను మంత్రులు ఆదేశించారు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వం వేలం వేయడాన్ని నిరసిస్తూ విద్యార్థిలోకం నిరసన వ్యక్తం చేస్తుంది. ఈ నేపథ్యంలో కంచ గచ్చిబౌలి HCU భూముల విషయంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. Hcu.. కంచ గచ్చిబౌలి స్థలాల్లో ఎలాంటి పనులు చేయొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించింది. వెంటనే పనులన్నీ ఆపేయాలని.. హైకోర్ట్ రిజిస్టర్ ఇచ్చిన నివేదికలో చాలా కీలక అంశాలు ఉన్నాయని సుప్రీంకోర్టు తెలిపింది.

ప్రభుత్వం నెల రోజుల్లో నిపుణుల కమిటీ వెయ్యాలని ఆదేశించింది. 6 నెల్లలోపు కమిటీ నివేదిక ఇవ్వాలని సూచించింది. ఫారెస్ట్ ను నాశనం చేసే కార్యక్రమం జరుగుతోంది. చెట్లు.. నెమళ్ళు.. పక్షులు.. వన్య ప్రాణులు ఉన్నాయి. వంద ఎకరాలను ఎలా కొట్టేశారు. ఎలాంటి ఉల్లంఘనలు జరిగినా సీఎస్ బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

# దేశ విభజనే వక్ఫ్ బిల్ లక్ష్యం

- వక్ఫ్ బిల్లు ఆమోదంపై సోనియా గాంధీ కీలక వ్యాఖ్యలు
- దేశ విభజన కోసమే వక్ఫ్ బిల్లు ఆమోదించారని వ్యాఖ్య



**హైదరాబాద్ ఏప్రిల్ 03(సిద్ధిపేట పవర్):** వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించింది. ఈ నేపథ్యంలో వక్ఫ్ బిల్లు అంశంపై కాంగ్రెస్ ఎంపీ సోనియా గాంధీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ సవరణ బిల్లు లక్ష్యం దేశ విభజనే అన్నారు. రాజ్యాంగంపై నిస్సిగ్గుగా దాడి జరిగిందని అభిప్రాయపడ్డారు. సమాజంలో శాశ్వత విభజనను తీసుకొచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని.. అందులో భాగంగానే వక్ఫ్ బిల్లును ఆమోదించినట్లుగా వ్యాఖ్యానించారు. దిగువ సభలో బిల్లును బుల్డోజర్ చేశారని చెప్పారు. అలాగే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును కూడా రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేందుకే సభలోకి తీసుకొస్తున్నారని సోనియాగాంధీ ధ్వజమెత్తారు. మోడీ నిర్ణయాలు కారణంగా దేశం అగాధంలోకి నెట్టబడుతోందని.. ఈ నిర్ణయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. రాజ్యాంగం కాగితంపైనే ఉంటుంది.. అందుకే దాన్ని బుల్డోజర్ చేయడమే బీజేపీ లక్ష్యమని పేర్కొన్నారు. న్యాయం కోసం ఎంపీలంతా కలిసి పోరాడాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇక పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రతిపక్షాలకు మాట్లాడే అవకాశమే ఇవ్వడం లేదని.. తరచుగా గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించారు.

వక్ఫ్ సవరణ బిల్లుకు లోక్‌సభలో ఆమోదం లభించింది. బుధవారం బిల్లుపై పార్లమెంట్‌లో వాడీవేడీగా చర్చ జరిగింది. దాదాపు 12 గంటల పాటు అధికారప్రతిపక్ష సభ్యులు ప్రసంగించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత బిల్లు ఆమోదం కోసం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా ఓటింగ్ నిర్వహించారు. బిల్లుకు అనుకూలంగా ఓటింగ్ పడడంతో ఆమోదం పొందింది. బిల్లుకు అనుకూలంగా 282 మంది ఓటు వేయగా.. 232 మంది సభ్యులు బిల్లును వ్యతిరేకించారు. ఇక గురువారం ఈ బిల్లు రాజ్యసభకు రానుంది. ఇక్కడ కూడా దాదాపు 8 గంటల పాటు చర్చ జరగనుంది.

# నగర వాసులకు ఉపశమనం

- హైదరాబాద్‌లో జోరు వాన
- మరో 4 రోజులపాటు వర్షం
- వెల్లడించిన వాతావరణ శాఖ
- పాతబస్తీలోనూ భారీ వర్షం
- చార్మినార్ నుంచి ఊడిపడ్డ పెచ్చులు

**హైదరాబాద్ ఏప్రిల్ 03(సిద్ధిపేట పవర్):** అధిక ఉష్ణోగ్రతలతో తీవ్ర ఇబ్బంది పడుతున్న నగరవాసులకు కొంత ఉపశమనం కలిగింది. హైదరాబాద్ లో గురువారం మధ్యాహ్నం తర్వాత ఆకాశం మేఘావృతం అయ్యి.. కుండపోతగా వర్షం పడింది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, సికింద్రాబాద్, కూకట్ పల్లి, గచ్చిబౌలితోపాటు మిగతా ప్రాంతాల్లో భారీగా వర్షం కురుస్తోంది. దీంతో రోడ్లు జలమయం అయ్యాయి. ఈ క్రమంలో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయ్యింది. తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లో కూడా భారీగా వర్షం కురిసింది. ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. దీంతో చాలా ప్రాంతాల్లో భారీ వృభాలు నెలకొరిగాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఈ క్రమంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అదేవిధంగా ఇటు పాతబస్తీలోనూ భారీగా వర్షం కురిసింది. అయితే, కురిసిన వర్షం ధాటికి చార్మినార్‌లోని ఓ మినార్ కొంత భాగం నుంచి పెచ్చులు ఊడి కింద పడ్డాయి. భాగ్యలక్ష్మి ఆలయం వైపు ఉన్న మినార్ నుంచి మట్టి ఊడిపడింది. దీంతో అక్కడున్నవారు పరుగులు తీశారు. ఇదిలా ఉంటే.. మరో నాలుగు రోజులపాటు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ప్రజలు, అధికారులకు సూచించింది.

# మసున్న మారాజు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..

- ప్రజా పంపిణీ వ్యవస్థలో విప్లవాత్మక మార్పు..
- పెద్దవాళ్ళు... పేదవాళ్ళు అనే తేడా లేకుండా అందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ...
- రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట..

**సిద్దిపేట పవర్:**

దేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రజా పంపిణీలో గొప్ప పథకానికి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు శ్రీకారం చుట్టిన సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి.అక్బర్ పేట భూంపల్లి మండలంలోని పోతారెడ్డిపేట, అక్బర్ పేట గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో పేదల ఆకలిని గుర్తించి ప్రతీ ఒక్కరి కడుపు నింపాలనే ఆలోచనతో మన ప్రజా ప్రభుత్వం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు భరతదేశంలోనే ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని చారిత్రాత్మక పథకాన్ని ప్రవేశ పెట్టారని తెలిపారు. ఆనాడు 2రూపాయలకు కిలో బియ్యం ప్రవేశ పెట్టిన ఎన్టీ రామారావు గారు ఎలా గుర్తుండిపోయారో ఇప్పుడు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశ పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 1కోటి రేషన్ కార్డుల ద్వారా 3కోట్ల 10లక్షల మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6కిలోల చొప్పున సన్న బియ్యం అందించడానికి 13వేల 500కోట్లు ఖర్చు అవుతుందని వివరించారు. ఇంత పెద్ద మొత్తం లో ఖర్చు చేసి, రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టాలనే ఉద్దేశ్యంతో అందిస్తున్న సన్న బియ్యం ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మల్లికార్జున్ రెడ్డి,దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, జిల్లా నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు, మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస గౌడ్, మాజీ సర్పంచ్ గుండా శంకర్, మహిళా అధ్యక్షురాలు కూతురు సుమలత, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్తే వెంకటేశం, పరశురాములు, వల్లెపు స్వామి, రెడ్డి బాల్ నర్స్ , కడవెరుగు రమేష్, బిక్షపతి, రాజమల్లు, సురేందర్ రెడ్డి వేల్పుల యాదగిరి ముదిరాజ్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.








# రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

- ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం
- దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**సిద్దిపేట పవర్:**

అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా గాంధీ నియమితులై వంద సంవత్సరాలు అయినా సందర్భంగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా తోగుట మండల తోగుట గ్రామం లోని గాంధీజీ విగ్రహనికి పూల మాల వేసి నివాళులు అర్పించి కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. తర్వాత తొగుట నుండి కాన్గల్ గ్రామం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం మాట్లాడుతూ"గాంధీజీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బానిసత్వంలో మగ్గుతున్న భారతదేశానికి స్వాతంత్రాన్ని తీసుకువచ్చిందని అన్నారు.ప్రజలందరికీ సమానత్వం స్వేచ్ఛ ను ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాశాడని,ప్రజల హక్కులను కాలరాసి రాజ్యాంగాన్ని మార్చేసి మళ్లీ మనుధర్మ శాస్త్ర పాలన తేవాలని ప్రయత్నం చేస్తున్న బీజేపీ కుట్రలను తిప్పికొడుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, నాయకత్వంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త రాజ్యాంగ పరిరక్షణకు పూనుకుంటారని మతోన్మాద శక్తుల కుట్రలను సాగనివ్వమని అన్నారు.ప్రజల హక్కులకు రక్షణ కల్పిస్తున్న రాజ్యాంగ పరిరక్షణ కు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు.గాంధీజీ శాంతి,బాబాసాహెబ్ అంబేద్కర్ సమతా సూత్రాల ఆధారంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు.బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ అగ్రవర్ణాల పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు.అలాగే రాజ్యాంగ రక్షణకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తీసుకువెళ్ళి రాజ్యాంగ పరిరక్షణకు నడుంకట్టాలని పిలుపునిచ్చారు అనంతరం మండల కేంద్రంలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు... కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గంలోని పాలు మండలాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఇందిరామ్మ కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, NSUI నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు......



# దేశం గర్వించే సేవలు సేవలంధించాలి

- సీఐ శ్రీనివాస్

**సిద్దిపేట పవర్:**

ఇండియన్ ఆర్మీకి దేశం గర్వించ దగ్గ సేవలందించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సీఐ శ్రీనివాస్ సూచించారు. దుబ్బాక మున్సిపల్ పరిధి లోని చెల్లాపూర్‌కు చెందిన సాయి వర్ధన్, దుంపలపల్లికి చెందిన రాకేష్, దుబ్బాకకు చెందిన గౌతమ్ ఇండియన్ ఆర్మీకి ఎంపికవడంతో గురువారం సీఐ కార్యాలయంలో ఆయన వారికి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నుండి ముగ్గురు యువకులు ఆర్మీకి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. యువత మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రుల కళలను నెరవేర్చాలన్నారు. ప్రతి యువకుడు దేశ భక్తిని కలిగి ఉండాలని కోరారు.

# గాంధీ, అంబేద్కర్ ను సాధారణీకరించడానికి బీజేపీ యత్నం

**సిద్దిపేట పవర్:**

గాంధీ, అంబేద్కర్, నెహ్రూ వంటి జాతీయ నాయకుల నాయకత్వాన్ని బీజేపీ సాధారణీకరించడానికి ప్రయత్నిస్తోందని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి కాంగ్రెస్ ఆరోపించారు. రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌ను అవమానించేలా పార్లమెంటులో వ్యాఖ్యలను చేసిన హోంమంత్రి అమిత్ షాను కేంద్ర మంత్రి వర్గం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. మండలంలోని నాగరాజు పల్లి, ఖానాపూర్, అంకుశాపూర్ గ్రామాలలో గురువారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ భారత రాజ్యాంగ సంరక్షణ, దేశ ప్రజా సంరక్షణ పాదయాత్ర నిర్వహించారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ దశాబ్దాలుగా అంబేద్కర్‌ను అవమానించి, రాజ్యాంగాన్ని కించపరుస్తూ వచ్చినా పాదయాత్ర ద్వారా ప్రజలకు తెలియజేస్తామని అన్నారు. డాక్టర్ అంబేద్కర్ వారసత్వ విలువలను కాపాడటానికి దేశవ్యాప్తంగా గ్రామాలు పట్టణాలను ఐక్యత, సామాజిక న్యాయం సందేశంతో అనుసంధానించేందుకు పాదయాత్రను జాతీయ పార్టీ ఆదేశాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హోం మంత్రి అమిత్ షాకి మద్దతు ఇవ్వడం ద్వారా డాక్టర్ అంబేద్కర్‌ను అవమానించడంలో ప్రధాని నరేంద్ర మోడీ భాగస్వామి అయ్యారని మండిపడ్డారు. భారతీయ జన సంఖ్యలో 90 శాతం మందికి వ్యతిరేకంగా బిజెపి పన్నుతున్న కుట్రలను కరపత్రాల ద్వారా వెల్లడిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో పాదయాత్ర ఇంచార్జిలు, బొమ్మల యాదగిరి, ఎల్లం యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పెట శంకర్, అచ్చిన సత్తయ్య, బాగు శ్రీకాంత్ యాదవ్, రాగుల కృష్ణ, గాండ్ల రమేష్, తిప్పని రాజేశ్వర్, రంగు అశోక్, కుసుంబ రాజేశం, చేర్యాల బాలయ్య, ముక్కెర లింగం, ఘనపురం రమేష్, గార్ల పాటి విక్రమ్ రెడ్డి, బొంగోని సతీశ్ గౌడ్, ఆరెపల్లి సురేశ్, బస్వరాజు రాములు, మోతెకాని కనకయ్య, బంగారు నర్సింలు, రజినీకాంత్, గూడెపు కనకయ్య, గొట్టం రంగారెడ్డి, ఇమ్రాన్ , బూశిరెడ్డి వెంకట్ రెడ్డి, బూశిరెడ్డి నర్సింహారెడ్డి, పిల్లి నర్సింలు, శేఖర్ రెడ్డి,లు పాల్గొన్నారు.






# ఆర్ఎంపి సేవలు అభినందనీయం

**సిద్దిపేట పవర్:**

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఆర్.ఎం.పి సేవలు అభినందనీయమని సిపిఐ మండల కమిటీ సభ్యులు కత్తుల భాస్కర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్.ఎం.పి శివశంకర్ గ్రామంలో సేవలు అందిస్తూ ఉన్నారని వారు గ్రామానికి ఎంతో సేవ అందిస్తున్నారని అన్నారు. కత్తుల భాస్కర్ రెడ్డి స్వయంగా ఆర్.ఎం.పి శివ శంకర్ క్లినిక్ కు వెళ్లి సాల్వ్ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.

# కేంద్రం ఇస్తున్న సన్నబియాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటు

**సిద్దిపేట పవర్ న్యూస్**రైనంగునూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ముక్క అనిల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రేషన్ బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం మొత్తం మేమే ఇస్తున్నట్టుగా ప్రచారం చేసుకోవడం అత్త సొమ్ము అల్లుడు దానం చేసినట్టుగా ఉందనీ ఒకరికి చొప్పున ఇచ్చే ఆరు కిలోల రేషన్ బియ్యం లో ఐదు కిలోలు కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని కేవలం ఒక కిలో బియ్యం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చుకుంటూ మొత్తం మేము ఇస్తున్నట్టుగా ప్రచారం చేసుకోవడం చాలా సిగ్గుచేటని ప్రధాని నరేంద్ర మోడీ గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా కరోనా సమయం నుండి పేదలకు ఉచితంగా రేషన్ బియ్యాన్ని పంపిణీ చేయడం జరుగుతుంది పేదలకు ఇంకా రేషన్ బియ్యం ఉచితంగా అందించాలనే ఆలోచనతో 2028 వరకు పొడిగించారని తెలియజేశారు



# మగ్ధుంపూర్ లో ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి

**సిద్దిపేట పవర్:**దొడ్డి కొమురయ్య జయంతిని నంగునూరు మండలంలోని మగ్ధుంపూర్ గ్రామంలో కురుమ సంఘం నాయకులు నిర్వహించారు. డోలు వాయిద్యంతో దొడ్డి కొమురయ్య చిత్రపటాన్ని ఊరేగించారు. ఈ సందర్భంగా కొమురయ్య త్యాగాన్ని కీర్తిస్తూ పాటలు పాడారు. అనంతరం గ్రామంలోని కర్మ సంఘం కార్యాలయం వద్ద కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య చేసిన కృషిని నాయకులు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు అచ్చిన సత్తయ్య, వాసర శ్యాంప్రసాద్, బట్ట బాలకిషన్, జాప నర్సింలు, బర్మ రాజు, కొత్త భగత్, బట్ట రమేష్ పాల్గొన్నారు.



# 'నీళ్ల కోసం మరో ఉద్యమం'..

- దుబ్బాక కు నీళ్లు ఇవ్వక పోతే.. హైదరాబాద్ కు వెళ్లే మల్లన్న సాగర్ జలాలను అడ్డుకుంటాం..

**సిద్దిపేట పవర్ న్యూస్**రై తులు గోస పడుతుంతే నిమ్మకు నీరెత్తినట్లు కాంగ్రెస్ ప్రభుత్వ కెసిఆర్ హయాంలో తాము ప్రాజెక్టులు ప్రధాన కాలువలు నిర్మిస్తే.కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఉప కాలువలు కూడా నిర్మించడం లేదు.. ఏడాది కాలంగా కాలువలు నిర్మించి నీళ్లు అందించాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.. మల్లన్న సాగర్ ప్రాజెక్టు మూలంగా తాము సర్వం కోల్పోయామని, మా కడుపు నింపిన తర్వాతే బయటకు నీళ్లు తీసుకెళ్లాలని, లేని పక్షం లో మల్లన్న సాగర్ వద్ద గోదావరి జలాలను అడ్డుకుంటామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు..

దుబ్బాక మండలంలోని పెద్ద గుండవెల్లి లో అధికారులు, రైతులతో కలిసి సాగునీటి వ్యవస్థ ను పరిశీలించారు.. బుల్లెట్ వాహనం మీద కుంటలకు, చెరువులకు, కాలువల వెంట కలియ తిరిగారు..

**ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..**

మల్లన్న సాగర్ నిర్మాణం మూలంగా తమ గ్రామాలను కోల్పోవడం తో పాటు రోడ్లు దెబ్బతిన్నాయన్నారు.. మా దగ్గర వెంటనే కాలువలు పూర్తి చేసి దుబ్బాక నియోజకవర్గ రైతంగానికి నీళ్లు ఇవ్వాలని లేని పక్షంలో హైదరాబాద్ వెళ్లే మల్లన్న సాగర్ నీళ్లను అడ్డుకుంటామన్నారు.. రైతులకు నీళ్లు ఇవ్వని పక్షం లో తెలంగాణ ఉద్యమం తరహా మరో ఉద్యమం నిర్మిస్తామని ఆయన పేర్కొన్నారు.. పెద్దగుండ వెల్లి పరిసర గ్రామాలకు ఎల్లారెడ్డి పేట నుండి ఎత్తిపోతల ద్వారా సాగునీరు అందించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. సన్న బియ్యం కార్యక్రమం అంటూ కొబ్బరికాయలు కొడుతున్న కాంగ్రెస్ నాయకులకు రైతులపించింది బాధలు పట్టవా అని విమర్శించారు..

తాము అధికారం లోకి వొస్తే వెంటనే కాలువలు పూర్తి చేసే వారమన్నారు..





## రేబర్తి పాఠశాలలో సందర్శించిన డి ఈ వో

**సిద్దిపేట పవర్ న్యూస్:** మద్దూర్ మండల్ లోని రేబర్తి ఉన్నత పాఠశాలను గురువారం రోజున జిల్లా విద్యాధికారి ఈ శ్రీనివాస రెడ్డి గారు సందర్శించి పాఠశాల అకాడమిక్ క్యాలెండర్ సంబంధించినటువంటి విషయాలను తెలుసుకొని ఉపాధ్యాయుల పని విధానాన్ని చూసి సంతృప్తి చెందారు. ఇట్టి సందర్భంగా ఉపాధ్యాయుల యొక్క సమస్యలను పరిష్కారం చేస్తానని ఉపాధ్యాయుల మరియు విద్యార్థుల యొక్క శ్రేయస్సు మాకు ప్రధాన అంశమని తెలియజేశారు ప్రధానంగా విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించే విధంగా ఉపాధ్యాయ బృందం సేవ చేయాలని సూచించారుఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు బి చంద్రభాను ఉపాధ్యాయ బృందం వారికి పాఠశాల వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను అందించి వార్షికోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సంపత్ కుమార్ ప్రశాంత్ కవిత సి ఆర్ పి లు బాలరాజు మరియు నగేష్ లు పాల్గొన్నారు.



# విద్యార్థినుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్**

**సిద్దిపేట పవర్ న్యూస్:**విద్యార్థినుల భద్రతకు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ ఆదేశించారు. నంగునూరు మండలం నర్మెట్ట గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వంటగదిని పరిశీలించి బియ్యం, కూరగాయల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. తరగతి గదులను తిరిగి పరిశీలించారు. స్నానపు గదులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, ఎంపీడీవో లక్ష్మప్ప, మండల విద్యాశాఖ అధికారి తగిరెడ్డి దేశి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థి దశలో చట్టపరమైన అవగాహన అవసరం

- **స్వాతి రెడ్డి,జిల్లా లీగల్ సెల్ అథారిటీ సర్వీసెస్ కార్యదర్శి**

**సిద్దిపేట పవర్ న్యూస్:**విద్యార్థి దశలోనే చట్టపరమైన అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని జిల్లా లీగల్ సెల్ అథారిటీ సర్వీసెస్ కార్యదర్శి స్వాతి రెడ్డి సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లి మోడల్ స్కూల్లో విద్యార్థిని, విద్యార్థులకు చట్ట పరంగా పొందే హక్కులు, బాధ్యతలు, చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా స్వాతి రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా అమ్మాయిలను అవహేళన చేసినా, ఇబ్బందులు పెట్టినా,ఇంకా ఎలాంటి సమస్య ఉన్నా పోలీసులను గానీ, న్యాయం సేవను గానీ సంప్రదించాలని తెలిపారు. ప్రజలు హక్కుల గురించి తెలుసుకున్నప్పుడే వాటిని రక్షించుకోగలుగుతారని తెలిపారు. చట్టపరమైన అవగాహన ఉన్నపాడే తమకు జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా న్యాయం కోసం పోరాడగలరని చెప్పారు. చట్టాల గురించి అవగాహన ఉన్న సమాజం శాంతియుతంగా ఉండి, అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దని, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని సూచించారు. మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, షీ టీమ్ విధులు, షీ టీమ్ ద్వారా రక్షణ పొందే విధానంపై రాజగోపాల్ పేట ఎస్సై ఆసిఫ్ వివరించారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో చట్టం, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దని, సోషల్ మీడియాకు దూరంగా ఉంటే భవిష్యత్ మంచిగా ఉంటుందని తెలిపారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అన్నారు. అనంతరం పాఠశాలలోని పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జానయ్య, అధ్యాపక బృందం, కోర్టు సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వృద్ధ దంపతులు మృతి

**సిద్దిపేట పవర్ న్యూస్:**అనుమానాస్పద స్థితిలో వృద్ధ దంపతులు మృతి చెందడంతో నంగునూరులో కలకలం రేపింది. నంగునూరు మండల కేంద్రానికి చెందిన వృద్ధ దంపతులైన ఆవుల కొమురయ్య 80, ఆవుల బుధవ్వ 75, గ్రామం సమీపంలోని అక్కనపల్లి గ్రామానికి వెళ్లే దారిలో తమ వ్యవసాయ క్షేత్రంలో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో గురువారం ఉదయం దంపతులు బయట కనిపించలేదు. దీంతో సమీపంలోని రైతులు అక్కడికి చేరుకొని డోరు పగలగొట్టి చూడగా వారిద్దరూ మృతి చెంది విగత జీవులుగా పడి ఉన్నారు. భార్య భర్తలు ఒకేసారి చనిపోవడం విషయాన్ని రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్కు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన సిద్దిపేట ఏసీపీ మధు, రూరల్ సీఐ శ్రీనివాస్, రాజగోపాల్ పేట ఎస్ఐ అసిఫ్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. మృతి చెందిన వృద్ధ దంపతులు ఉన్న రూమును క్షుణ్ణంగా తనిఖీ చేశారు మృతికి గల కారణాలను విచారించారు. అనంతరం మృతదేహాలను పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం వచ్చే రిపోర్టు ప్రకారం పరిశోధన జరుపుతామని భార్యాభర్తలు ఒకేసారి మృతి చెందడంతో ఎవరికైనా అనుమానం వస్తుందని అదే కోణంలో పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా పరిశోధన నిర్వహిస్తామని ఏసిపి మధు తెలిపారు.




## పోలీస్ కమిషనర్ అనురాధ ను మర్యాదపూర్వకంగా కలసిన నూతన పబ్లిక్ ప్రాసిక్యూటర్

**సిద్దిపేట పవర్ న్యూస్**సిద్దిపేట ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ సెషన్ కోర్టు , స్పెషల్ ఫోక్సో కోర్టు నూతన పిపి గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆత్మ రాములు, ఈరోజు మర్యాదపూర్వకంగా కలిశారు డాక్టర్ అనురాధ ఐపీఎస్ ను కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అభినందించి. ఫోక్సో మరియు మహిళలకు సంబంధించిన కేసులలో హత్య కేసులలో నేరస్తులకు శిక్షలు పడే

# హెచ్ సి యు భూముల వేలం ఆపాలి....

- **కార్పొరేట్ల మాయలో కాంగ్రెస్ సర్కార్**
- **సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో...**

**సిద్దిపేట పవర్ న్యూస్:**కార్పొరేటు పెట్టుబడిదారుల మాయలో పడి కాంగ్రెస్ సర్కారు విద్యార్థులపై, ప్రజాస్వామ్య వాదులపై నిర్బంధాన్ని ప్రయోగించి అరెస్టులు చేయడం కేసులు పెట్టడం దుర్మార్గమైన చర్య అని ఈ విధానాన్ని వెంటనే మానుకొని హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికి వెళ్లకుండా ఉండాలని ఈ భూముల వేలాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో కాంగ్రెస్ ప్రభుత్వ చర్యలను తీవ్రంగా వ్యతిరేకించడం జరిగింది. బుధవారం రోజున సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చేర్యాల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని యూనివర్సిటీకే వదిలివేయాలని ఈ భూముల వేలాన్ని ఉపసంహరించుకోవాలని కార్పొరేటు శక్తులతో కుమ్మక్కై దొడ్డి దారిన సొంత లాభాలు పొందే విధంగా వ్యవహరించే విధానం మార్చుకోవాలని ఈ భూముల జోలికొస్తే విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు ,వామపక్షాలు ,ప్రతిపక్ష పార్టీలు చూస్తూ ఊరుకోరని వీరి పట్ల నిర్బంధాన్ని ప్రయోగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయాలని చూస్తూ అధికార అహంకారంతో పోతే పతనం తప్పదని ఇకనైనా ఈ ప్రయత్నాన్ని మానుకోవాలని ఈ భూముల జోలికి వెళ్ళవద్దని నిరసన తెలియజేస్తూ విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండ



కింది అరుణ్ కుమార్, పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, పోలోజు శ్రీ హరి, ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం, కాసెట్టి ఆంజనేయులు, కొంగరి శ్రీధర్, బియ్య సిద్దులు, శనిగరం కిష్టయ్య ,యాడారం బ్రహ్మయ్య, శనిగరం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత

**సిద్దిపేట పవర్ న్యూస్**సి సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట గ్రామానికి చెందిన ఉమ్మడి మెదక్ జిల్లా MRPS మాజీ అధ్యక్షులు గంధమల యాదగిరి ఇటీవల మృతి చెందాడు గత పది రోజుల క్రిందట అనారోగ్యంతో కొన్ని నెలలుగా ఇబ్బంది పడుతూ మృతి చెందడం జరిగిందనీ అన్నారు విషయాన్ని తెలుసుకున్న (DJS) దళిత జన సమితి అధినేత రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొజ్జ యాదగిరి అక్కడికి వెళ్లి వారి యొక్క కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు వారికి మనోధైర్యం నింపి తన వంతు సహాయంగా నిరుపేద కుటుంబమైన వారికి 50కిలోల బియ్యం బొజ్జ యాదగిరి గారి చేతుల మీదుగా ఆ కుటుంబానికి అందజేశారు ఆయన వెంట రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండె సంపత్,(DJSF)దళిత జన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ రాకేష్, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొజ్జ రమేష్, ఇప్పల పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు



## ఏప్రిల్ 6 నుంచి 12 వరకు బీజేపీ ఆవిర్భావ దినోత్సవాలు..

- **బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్**

**సిద్దిపేట పవర్ న్యూస్:** జిల్లాలో ఏప్రిల్ 6 నుంచి 12 వరకు బిజెపి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ తెలిపారు.గురువారం బిజెపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లా పదాధికారుల సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కీర్తి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈనెల 6న జిల్లా కార్యాలయంలో జెండా ఆవిష్కరణ ఉంటుందన్నారు.అలాగే 7న ప్రతి క్రియాశీల కార్యకర్త ఇంటిపై జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు.ఈనెల 8,9 తేదీల్లో మండలాల వారీగా క్రియాశీల సభ్యులతో సమావేశాలు నిర్వహించాలన్నారు.10,11,12 తేదీల్లో గావ్ ఛలో,బస్తీచలో అభియాన్ కార్యక్రమాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.స్వచ్ఛతా అభియాన్ కార్యక్రమం ద్వారా కేంద్ర పథకాల లబ్ధిదారులతో సమావేశం,బస్తీలు,గ్రామాల్లో పబ్లిక్ సమావేశం ఏర్పాటు చేసి పాల్గొనాలన్నారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు.సన్న బియ్యం మేమే ఇస్తున్నామని చెప్తున్నా కాంగ్రెస్ నాయకుల మాటలను తిప్పి కొట్టాలన్నారు.ప్రతి మనిషికి 5 కిలోల బియ్యం కేంద్రమే ఇస్తుందని అన్నారు.రేషన్ షాపుల్లో ప్రధాని మోడీ ఫోటో పెట్టాలని కార్యకర్తలకు సూచించారు.సమావేశంలో వంగ రాంచంద్రారెడ్డి,దూది శ్రీకాంత్ రెడ్డి, జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి,గుండ్ల జనార్దన్,ఉమా రెడ్డి,శివకుమార్,శివ,రామ్ రెడ్డి,వివిధ మండల అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.




## రాజ్యాంగ పరిరక్షనే కాంగ్రెస్ లక్ష్యం



**సిద్దిపేట పవర్ న్యూస్:** పార్లమెంట్ లో బీజేపీ ఎంపీ అమితాషా అంబేద్కర్ పై అలాగే భారత రాజ్యాంగాన్ని అవమానపరిచేలా మాట్లాడడాన్ని నీరసిస్తూ దేశ వ్యాప్తంగా రాజ్యాంగ పరిరక్షనే ధ్యేయంగా గురువారం ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆదేశాల మేరకు చిన్నకోడూరు మండల కేంద్రం లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో చిన్నకోడూరు మండల పరిధిలోనీ అనంతసాగర్, చర్ల అంకిరెడ్డిపల్లి గ్రామంలో పాదయాత్ర నిర్వహించడం జరిగింది . కార్యక్రమానికి కోర్డినేటర్లు గా సిద్దిపేట కౌన్సిలర్ సాకి ఆనంద్ , డీసీసీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షాబోద్దీన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు బీజేపీ ప్రభుత్వం రెండు నాలుకల ధోరణి ల ప్రవర్తిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మా నాయకుడైన రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి దేశ చరిత్ర లో ఏ పార్టీ చేయని విధంగా ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. బీసీ అని చెప్పుకునే నరేంద్రమోడీ బీసీ లపై చిత్తశుద్ధి ఉంటే గత 10 ఏండ్లు గా కేంద్రం లో అధికారం లో ఉండి బీసీలకు రిజర్వేషన్ ఎందుకు కల్పించలేదని ప్రశ్నించారు మా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించి అసెంబ్లీ లో బిల్లు ఆమోదింపజేసిందన్నారు ఇకనైనా ఈ బీజేపీ నాయకులు బీసీల పై చిత్త శుద్ధి ఉంటే పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి బిల్లును ఆమోదింప చేయాలని లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చందబోయిన పరశురాం, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగరాల రాజు ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్ కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్, నాయకులు నముండ్ల వినోద్, బైరి యాదగిరి,కొమ్ము ఎల్లయ్య, మెట్ల అజయ్, దొంతర బోయిన సంపత్, రాజా వర్ధన్ రెడ్డి, ఉడుత వేణు, కొమ్ము నర్సింలు, నూనె నర్సింలు, కొట్టే సంపత్, ఎల్లారెడ్డి, కర్రె మధు, దుగ్యాని వెంకటయ్య, పంతం శీను, తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం పథకంతో పేదలకు లబ్ధి

**సిద్దిపేట పవర్ న్యూస్**సిరాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకంతో పేదలకు లబ్ధి చేకూరుతుందని సిద్దన్నపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి రవికుమార్ పేర్కొన్నారు. నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో గురువారం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బంగారు నరసింహులు, మూలరాంరెడ్డి, , బొల్లు సంజీవ్ కుమార్, పంగ రాజశేఖర్ రెడ్డి, ఆదిమూలం మైసయ్య దేవులపల్లి పెద్ద రామయ్య తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు



## విద్యార్థులకి గుండె సంబంధిత పరీక్షలు

**సిద్దిపేట పవర్ న్యూస్:** సిద్దిపేట పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ యందు శ్రీ సత్య సాయి సేవా సంస్థ వారు ఉచితంగా విద్యార్థులందరికీ గుండెకు సంబంధించినటువంటి అన్ని పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం రెండు రోజులపాటు పాఠశాల లో గల 249 మంది విద్యార్థులకు పరీక్షలు సత్య సాయి సంజీవని సేవ ట్రస్ట్ బృందం జగన్నాథ శర్మ నేతృత్వంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో విద్యాపీఠం జిల్లా కార్యదర్శి సాంబశివరావు ప్రధానాచార్యులు మోత్కు నరేష్ కుమార్ విద్యార్థులు ఆచార్యుల బృందం పాల్గొన్నారు.